# చివరి ఆయకట్టుకు నీరందిస్తాం



గోపల్‌దిన్నె రిజర్వాయర్ లింక్‌కెనాల్‌కు పూజలు చేస్తున్న మంత్రి జూపల్లి

- మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల, జూన్ 14 : కెనాల్ పనులు పూర్తి చేసి గోపల్‌దిన్నె రిజర్వాయర్ చివరి ఆయకట్టు వరకు నిరంతరం నీటి సరఫరా చేయడం చేస్తామని ఎక్సైజ్ సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం సంగినేనిపల్లి గ్రామంలో పర్యటించి జైబాపూ, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సింగోటం రిజర్వాయర్ నుంచి గోపల్‌దిన్నె రిజర్వాయర్‌కు లింక్ కెనాల్ ఏర్పాటు కోసం మంత్రి జూపల్లి భూమి పూజ నిర్వహించారు. అనంతరం మండలకేంద్రంలోని మహనీయుల విగ్రహాలు అంబేద్కర్, జ్యోతిరావుపూలే, బాబూ జగ్జీవన్‌రావు విగ్రహాలకు పాలాభిషేకం చేశారు.

కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం



లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, జూన్ 14 : ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయమని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని గద్వాల, మల్దకల్, గట్టు, ధరూర్, కేటీదొడ్డి మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన 59మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి చికిత్స పొందిన వారికి సీఎం సహాయనిధి ద్వారా చేయూతనిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీవైస్‌చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, మాజీజెడ్పీటీసీ రాజశేఖర్ పాల్గొన్నారు.

# యువతరానికి స్ఫూర్తి చేగువేరా



చేగువేరా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

వనపర్తి టౌన్, జూన్ 14 : యువతరానికి, పోరాట యోధులకు స్ఫూర్తి చేగువేరా అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ప్రపంచ విప్లవ సేనాని చేగువేరా జయంతిని మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారాంప్రకాశ్ మాట్లాడుతూ.. అర్జెంటీనా విప్లవకారుడు డాక్టర్, ఇంజినీర్, బహుభాషా కోవిదుడు, రచయిత, కవి, మేధావి, గెరిల్లా యోధుడు చేగువేరా అన్నారు. కార్యక్రమంలో వ్యాఖ్యత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, మహనీయుల స్ఫూర్తి వేదిక నేతలు దేవన్న నాయుడు, బాలస్వామినాయుడు, కురుమయ్య, పరమేశ్వరాచారి, సత్యంచారి, వెంకటేశ్, బక్కన్న, కురుమూర్తి, నరసింహ, రాములు, రాంబాబు, గంధం శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తక్షణ పరిష్కారం కోసమే లోక్ అదాలత్



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



మాట్లాడుతున్న గద్వాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత

- వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

వనపర్తి టౌన్, జూన్ 14 : లోక్ అదాలత్ ద్వారా న్యాయం జరుగుతుందని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం ఆర్ సునీత అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను సారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టుతో పాటు ఆత్మకూరు కోర్టులో లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ.. కక్షిదారులందరూ జాతీయ లోక్‌అదాలతను సద్వినియోగం చేసుకోవాలని, రాజీమార్గమే రాజమార్గమని రాజీ కురుర్చుకోవడం వల్ల ఇరువర్గాలు సంతోషంగా ఉంటారన్నారు. కక్షలు కార్పాన్యాలు లేకుండా సుఖసంతోషాలతో జీవనం సాగించవచ్చన్నారు. అనంతరం జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజిని మాట్లాడుతూ.. లోక్‌అదాలత్ అనేది కక్షిదారులకు గొప్ప అవకాశమని సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరగకుండా కేసులు పరిష్కరించుకోవచ్చని, అవకాశాన్ని కక్షిదారులు అందరూ సద్వినియోగం చేసుకొని వారి కేసులను వివాదరహితంగా రాజీ కుదుర్చుకోవాలన్నారు. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో ప్రీ లిటిగేషన్ కేసులు 5,600, సివిల్ కేసులు 15, క్రిమినల్ కేసులు 2,552 కేసులు మొత్తం 8,167 కేసులు పరిష్కరించామని న్యాయమూర్తులు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ మూర్తులు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### రాజీ మార్గమే రాజ మార్గం :

**గద్వాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత**

గద్వాల అర్బన్, జూన్ 14 : లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల వారు రాజీమార్గంలో కేసును పరిష్కరించుకొవడం వల్ల ప్రశాంతంగా ఉండటానికి మంచి అవకాశమని జిల్లా న్యాయ సేవాసంస్థ చైర్మన్, జిల్లాప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ క్రమంలో సివిల్ 17,క్రిమినల్ 8164,బ్యాంక్ ప్రీ లిటిగేషన్ 4,మోటర్ వాహన ప్రమాదం 2, సైబర్ 10 కేసులతో కలిపి మొత్తం 8,195 కేసులను ఇరు వర్గాల రాజీ మేరకు కేసులను పరిష్కరించినట్లు తెలిపారు.ఈ కేసుల నుంచి కక్షిదారుల నుంచి మొత్తం రూ.63,69,410 వసూలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయ మూర్తి ఎస్.రవికుమార్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ న్యాయ మూర్తి పూజిత, పీపీ సంజన, సైబర్‌క్రైం సీఐ రాజు, న్యాయవాదులు, ఎస్సైలు, కోర్టుసిబ్బంది, అదాలత్ సిబ్బంది ఉన్నారు.

**అలంపూర్‌లో..**

అలంపూర్, జూన్ 14 : కేసుల తక్షణ పరిష్కారం కోసమే లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్టు అలంపూరు సివిల్ కోర్టు జడ్జి మిథున్ తేజ అన్నారు. శనివారం అలంపూరు కోర్టులో నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌లో సివిల్, క్రిమినల్ మొత్తం 31 కేసులు ,ఎస్టీసీ కేసులు 3, 701 పరిష్కరించామని లోక్‌అదాలత్ ఇన్ చార్జ్ సాయితేజ తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గువ్వల శ్రీనివాసులు ,న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి మిథున్‌తేజ

### చెరుకు కోతలకు లేబర్‌ను తెప్పించాలి

అమరచింత, జూన్ 14 : వనపర్తి జిల్లాలోని కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో రైతులు పండించిన చెరుకుపంట కోతలకు వచ్చిన సందర్భంగా యాజమాన్యం పంటకోతలకు తొందరగా లేబర్‌ను తెప్పించాలని చెరుకు ఉమ్మడి జిల్లాల రైతుసంఘం అధ్యక్షుడు నాయకుడు రాజన్న కోరారు. శనివారం ఆయన స్థానిక చెరుకు రైతుల సంఘం నాయకులతో పాటు ఫ్యాక్టరీ యాజమాన్యం, అధికారులతో కలిసి లేబర్ జంటల కోసం మహారాష్ట్రకు వెళ్లడం జరిగిందన్నారు. గతంలో అక్కడినుంచి లేబర్ వచ్చి చెరుకు పంటను కటింగ్ చేశారని, ఇప్పుడు కూడా అక్కడినుంచే లేబర్‌ను ఎక్కువ మందిని తీసుకొచ్చి తొందరగా రైతులపంటను కటింగ్ చేయాలని యాజమాన్యం, అధికారులను కోరారు.

### నాల్గో తరగతి ప్రవేశాలకు ఎంపిక చేయాలి

గద్వాలటౌన్, జూన్ 14 : ప్రభుత్వ క్రీడా పాఠశాలలు హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ యందు నాల్గవ తరగతిలో విద్యార్థుల ప్రవేశానికి ఎంపిక పోటీలను మండల, జిల్లాస్థాయిలో నిర్వహించాలని డీవైఎస్‌వో జితేందర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 19 వరకు మండల స్థాయిలో ఎంపికలు నిర్వహించాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను డీవైఎస్‌వో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. జాబితా ప్రకారం జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

# రక్తదానం చేసి.. ప్రాణదాతలు కావాలి

ధరూరు, జూన్ 14 : రక్తదానం చేసి విలువైన ప్రాణాలకు భరోసా ఇవ్వాలని డాక్టర్ వినిమా అన్నారు. శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని రైతువేదికలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, అర్ఎంపీ వైద్యులు, యూత్‌సభ్యులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. సాధారణంగా సగటు మనిషి రక్తాన్ని ఏ, బీ, ఏబీ, వో గ్రూప్‌లుగా విభజించారు. ఎర్రరక్త కణాలపై ఉండే యాంటిజెన్‌ల ఆధారంగా ఈ గ్రూపులను నిర్ణయిస్తారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలి కన్వీనర్ అబ్రహం వెస్లీ, జిల్లా ఎన్సీడీ సమన్వయకర్త శ్యాంసుందర్, మాజీసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది, పీఆర్‌వో రాకేశ్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్గనైజర్ శ్రీనివాస్, రెడ్‌క్రాస్ సొసైటీ మండల సెక్రటరీ ఎండీ నౌషాద్, అర్ఎన్ రాజు, జోషువా రొనాల్డ్ తదితరులు పాల్గొన్నారు.



ధరూర్‌లో శిబిరాన్ని ప్రారంభంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అబ్రహం

**రక్తదాతలు ప్రాణదాతలు**

వనపర్తి టౌన్, జూన్ 14 : రక్తదాతలు మనిషి ప్రాణాలు కాపాడే గొప్ప దాతలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్ అన్నారు. శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆయన పట్టణంలోని పలువురు రక్తదాతలను సన్మానించారు.



వనపర్తిలో రక్తదాతలను సన్మానిస్తున్న సాహితీ కళావేదిక ప్రతినిధులు

రక్తదానం చేసిన పోచరవీందర్‌రెడ్డి, పోతుల రాము, మురళి, ప్రవీణ్ తదితరుల కళా వేదిక పక్షాన శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సూర చంద్రశేఖర్, గణేశ్‌కుమార్, దేశిరాములు, బైరోజు చంద్రశేఖర్, రవి, అరవిందు, చిన్న, పవన్ తదితరులు ఉన్నారు.

# ఉచిత విద్యుత్ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- వనపర్తి రజక సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్

ఖిల్లాఘణపురం, జూన్ 14 : రజక, నాయీబ్రాహ్మణ వృత్తిదారులకు ఉచిత విద్యుత్ పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని రజక సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో హలో రజక చలో హైదరాబాద్ మహాధర్నా కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ.. రజక, నాయీబ్రాహ్మణ వృత్తిదారుల ఉచిత కరెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని, కరెంటోళ్ల వేధింపులను ఆపాలని, అధిక బిల్లులను రద్దు చేయాలన్నారు. అదేవిధంగా కేటగిరి ఎల్‌టీ 2 నుంచి ఎల్‌టీ 4 కేటగిరికి మార్చాలని, మున్సిపాలిటీ, మండలకేంద్రాల్లో మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా సుమారు 1,12, 586కి మంది పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, గత ఏడాది కాలంగా ఉచిత విద్యుత్ పథకానికి రజకులకు రూ.187కోట్లు, నాయీబ్రాహ్మణులకు రూ.43కోట్ల పెండింగ్ బకాయి బిల్లులు బడ్జెట్‌ను ప్రభుత్వం విద్యుత్ శాఖకు సకాలంలో చెల్లించక పోవడంతో విద్యుత్ శాఖ అధికారులు బిల్లులు చెల్లించాలని ఒత్తిడి తీసుకురావడంతో పాటు అక్కడక్కడా కనెక్షన్లు కూడా తీసివేస్తున్నారన్నారు. బిల్లులను వెంటనే విడుదల చేయాలని, జీవో అమలయ్యే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల సాధనకై ఈ నెల 17న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నాను రజక, నాయీబ్రాహ్మణ నాయకులు, వృత్తిదారులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న రజక సంఘం నేతలు

కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం నాయకులు దేవర కొండ విజయ్, తిరుపతయ్య, బాల స్వామి, శ్రీనివాసులు, శ్రీనివాసులు, రమేశ్, శివ, పెంటమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ విగ్రహం ధ్వంసం

గోపాల్‌పేట, జూన్ 14 : మండలంలోని పొల్కెపహాడ్‌లో మహాత్మాగాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసంచేశారు. ఈ ఘటన శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు కోరారు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. గ్రామంలో ఇలాంటివి చోటుచేసుకోకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు.

### ప్లాట్‌పేపర్లు పోగొట్టుకున్న మహిళ

గద్వాల అర్బన్, జూన్ 14 : జిల్లా కేంద్రానికి చెందిన వరలక్ష్మి తన ప్లాట్‌కు సంబంధించిన పేపర్లు పోగొట్టుకున్నట్లు బాధిత మహిళ శనివారం పేర్కొంది. వరలక్ష్మి కథనం మేరకు.. జిల్లా కేంద్రంలోని నల్లకుంట కాలనీకి చెందిన వరలక్ష్మి అనే మహిళ జిల్లా కేంద్ర సమీపంలోని చెనుగోనిపల్లి శివారులో ప్లాట్‌ను కొనుగోలు చేసింది. అందుకు సంబంధించి ఒర్జినల్ ప్లాట్‌పత్రాలు సమీప రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఇంటికి వచ్చే క్రమంలో అదృశ్యమయ్యాయి. తనకు సంబంధించిన ప్లాట్‌పేపర్లు కనిపించడం లేదని గద్వాల టౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

### రైతుభరోసాకు దరఖాస్తులు

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి

గద్వాల, జూన్ 14 : కొత్తపాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతుభరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి సక్రియానాయక్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. భూభారతి లాగిన్‌లో 5 జూన్ 2025 వరకు ఆన్‌లైన్‌లో నమోదైనా రైతులు రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. జిల్లాలో 4,451 మంది రైతులు కొత్తగా పాస్ పుస్తకాలు పొందినట్లు గుర్తించినట్లు ఆయన చెప్పారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయవిస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ సంచాలకులను సంప్రదించి కొత్తపాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా తదితరవి జిరాక్స్ పత్రాలతో పాటు దరఖాస్తులో రైతు సంతకం చేసి నేరుగా అందజేయాలన్నారు. రైతుల వివరాలు నమోదు ఈ నెల 18 వరకు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### నేడు భూ భారతి రెవెన్యూ సదస్సు

అయిజ, జూన్ 14 : పట్టణంలోని సబ్‌మార్కెట్ యార్డులోని రైతువేదికలో ఈ నెల 16న అయిజ పట్టణ రైతుల సౌకర్యార్థం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తాసీల్దార్ జ్యోతి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

మదనాపురం, జూన్ 14 : మండలకేంద్రంలో రైల్వేక్వార్టర్స్‌లో వ్యక్తి మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకున్నది. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. మదనాపురం చెందిన ఇనుముల శ్రీనివాసులు(42) రైల్వేక్వార్టర్స్‌లో మృతి చెంది పడిఉన్నాడు. శ్రీనివాసులు పెయింటింగ్ పనిచేస్తూ జీవనం కొనసాగుస్తున్నాడని తెలిపారు. అయితే మృతుడు శరీరం పూర్తిగా కుళ్లిపోయి వారం రోజుల వుతుందన్నారు. శ్రీనివాసులుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. మృతుడి భార్య హారిక ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### మహనీయుల విగ్రహావిష్కరణలు

- హాజరు కానున్న ప్రముఖులు


అలంపుర్, జూన్ 14 : నియోజకవర్గంలోని ఉండవల్లి మండలం కలుగోట్ల గ్రామంలో ఆదివారం చేపట్టబోయే అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

కావున అభిమానులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. అలాగే ఎమ్మెల్యే విజయుడు హాజరు కానున్నట్లు తెలిపారు.

# కొనసాగుతున్న వరద

అయిజ, జూన్ 14 : కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణా, తుంగభద్ర నదులకు వరద కొన సాగుతున్నది. జూరాల, తుంగ భద్ర ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లో వచ్చి చేరు తోంది. శనివారం జూరాలకు 15వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, నెట్టెంపాడ్ ఎత్తిపోతల పథకం 1,500, కోయిల్‌సాగర్ లిఫ్టునకు 315, విద్యుత్ ఉత్పత్తికి 35,016 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తం అవుట్ ఫ్లో 36,900 క్యూసెక్కులుగా నమోదైంది. పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 7.836 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. తుంగభద్ర డ్యాంకు వరద కొన సాగుతోంది. ఇన్‌ఫ్లో 6,500 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 128 క్యూసెక్కులు ఉన్నది. 105.788 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 26.140 టీఎంసీలు నీటి నిల్వ ఉన్నది. అలాగే కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు వరద చేరు తోంది. ఇన్‌ఫ్లో 5,455 క్యూసెక్కులు ఉండగా, దిగువన ఉన్న సుంకేసుల బారాజ్‌కు 5,100 క్యూసెక్కులు చేరుతుండగా, ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 355 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఆర్డీఎస్ ఆనకట్టలో ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8.7 అడుగుల మేర నీటి మట్టం ఉన్నది.

# ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



చిట్యాలలో తల్లిదండ్రులతో మాట్లాడుతున్న జీహెచ్ఎం గణేశ్‌కుమార్

మల్దకల్, జూన్ 14 : గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు మొగ్గు చూపకుండా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మల్లెందొడ్డి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు,ఉపాధ్యాయుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ..రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యకై ప్రభుత్వాలు ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటాయన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వనపర్తిలో..**

వనపర్తి టౌన్, జూన్ 14 : విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎం గణేశ్ కుమార్ అన్నారు. శనివారం చిట్యాల గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపిస్తున్న వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి కల్పిస్తున్న వసతులను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ది రవి, మహ్మద్ షఫీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.


# నీట్ చరిత్రలో అపూర్వ ఘట్టం
# వన్ క్లాస్ స్పెషల్ ప్రోగ్రాంతో...

ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్‌తో నాణ్యమైన విద్యను అందిస్తూ 85 మంది సాధారణ విద్యార్థులలో 38 మంది విద్యార్థులకు పైగా మెడికల్ సీట్లు సాధింపజేసి తల్లిదండ్రుల డాక్టర్ కలలను నిజం చేసి వారిచే ఆదరాభిమానాలు చూరగొన్న విద్యా సంస్థ వాగ్దేవి




MBBS, BDS, BAMS, BHMS, BUMS లో సీట్లు సాధించబోయే మా వాగ్దేవి ఆణిముత్యాలైన విద్యార్థులందరికీ శుభాభినందనలు

NEET LONG TERM
Classes Starts from : 16-06-2025




VAGDEVI
IIT-NEET ACADEMY
New Town, MAHABUBNAGAR. Cell : 9133005511, 9133005544
https://www.vagdevi-iit-neet-academy.in/



# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BUILDING CONSTRUCTION**

★ Mahabubnagar పాత జిల్లాలో ఇండివిజువల్ ఇల్లు, హాస్పిటల్ బిల్డింగ్, కమర్షియల్ బిల్డింగ్ కట్టుకోవాలనుకునే వారికి మేము పూర్తిగా 100% క్వాలిటీతో మీ కలలను సాకారపరుస్తు అద్భుతంగా నిర్మించి ఇవ్వగలం. **Brick & Bond Home Constructions. Contact Cell Nos : 7013510429, 9160069191.**

NT-MBNR

**FLAT FOR SALE**

★ Mahabubnagar టౌన్లో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 2BHK మరియు 3BHK Flats అమ్మకానికి కలవు. Ready to occupy, 90% హౌసింగ్ లోన్ ఫెసిలిటి, False Celling, లిఫ్ట్, జనరేటర్ మరియు 24 గంటలు CC కెమెరా సౌకర్యం కలదు. SS Constructions. **Contact Cell Nos : 7013510429, 9441382770.**

NT-MBNR

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**RS ACADEMY**
INSTITUTE For IIT JEE & NEET
అడ్మిషన్లు ప్రారంభమైనవి
upto 50% Fee Concession
- IIT JEE + INTER
- NEET + INTER
- EAMCET + INTER
- IIT JEE / NEET / EAMCET ( Long Term )
- IIT / NEET FOUNDATION

Director:
Masthan Sir, IIT Kharagpur
Newtown, Padmavathi Colony, Mahaboobnagar.
Cell: 7989324528 , 9398159437

**LONG TERM COACHING**

★BiPC-NEET & MPC-IIT Longterm Coaching Starts Immediately, Sri Chaitanya Jr. College, Hyderabad Contact K. Ashok Reddy, AO-9441884705

NTK-000000

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748